# దివ్యవనాలు – విశిష్టత

35వ భాగం

జె. వేణిమాధవి
నేచురలిస్ట్
www.vedicvanas.com



(గత సంచిక తరువాయి)

## సప్తర్షి వనం



**కశ్యపాత్రి భరద్వాజో విశ్వామిత్రోతథ గౌతమః।**
**జమదగ్ని ర్వశిష్టశ్చఋషయశ్చ సప్తస్మృతః॥**

మనం ఇప్పటివరకు సప్తర్షులు వారి విశిష్టత, వారికి సంబంధించిన దివ్యవృక్షాల గురించి తెలుసుకున్నాం. అవన్నీ ఒకసారి క్లుప్తంగా మననం చేసుకొని, సప్తఋషుల గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

1) అత్రి – అనసూయ
2) గౌతముడు – అహల్య
3) కశ్యపుడు – అదితి
4) వశిష్ఠుడు – అరుంధతి
5) భరద్వాజుడు – సుశీల
6) విశ్వామిత్రుడు – మేనక
7) జమదగ్ని – రేణుకాదేవి

### ఋషిపంచమీ వ్రతం

సప్తర్షి వ్రతాన్ని ఋషిపంచమీవ్రతమని కూడా అంటారు. సప్తర్షులు వారి భార్యల అనుగ్రహం కొరకు ఈ వ్రతాన్ని ఆచరించినట్లు పురాణాల్లో ప్రస్తావించబడింది. ఈ వ్రతాన్ని భాద్రపద మాసం శుద్ధ పంచమినాడు ఆచరిస్తారు. అంటే ఇది మనం ప్రతి ఏడాది ఎంతో భక్తిశ్రద్ధలతో జరిపే వినాయకచవితికి మరుసటిరోజే వస్తుందన్నమాట. ఈ సంవత్సరం ఇది సెప్టెంబరు 10 న వచ్చింది.

ఈ వ్రతం గొప్పదనం గురించి మొట్టమొదట శ్రీకృష్ణుడు యుధిష్ఠురునికి తెలిపినట్లు పురాణప్రశస్తి. దీన్ని శ్రద్ధగా ఆచరించినవారికి దుఃఖాలు సమసి, సర్వశుభాలు కలుగుతాయని శ్రీకృష్ణుడు చెప్పాడు. ఈ వ్రతాన్ని ఒక్కో ప్రదేశంవారు ఒక్కోరకంగా చేస్తుండటాన్ని మనం గమనించవచ్చు.

* ఉత్తరాదిలోని స్త్రీలు, వారు రజస్వలైన సమయాల్లో తెలిసీ తెలియక జరిగే దోషాలను నివృత్తి చేసుకొనేందుకు ఈ వ్రతాన్ని ఆచరిస్తూంటారు. ఈ వ్రతాచరణ వల్ల కేవలం ఇప్పటివే కాకుండా గత జన్మల పాపాలు కూడా నశిస్తాయని వారి నమ్మకం.
* జైన మతస్తులకు, నేపాలీలు చేసుకునే ముఖ్యమైన పండుగల్లో ఇదొకటి. వీరు తదియనాడే ఉపవాస దీక్షలను మొదలుపెట్టి పంచమినాడు ముగిస్తారు. ఈ సందర్భంగా వారు తమ నోటిని, చేతులను 108 సార్లు శుభ్రపరచుకొంటారు. ఉత్తరేణి, దైత్యవాన్ వంటి ఔషధీకృత వనమూలికలతో శుద్ధి స్నానాలు చేస్తారు. (హర్తాలికా తేజ్ పూజ)





* మరికొందరు... సప్తఋషులు వారికి అపారమైన జ్ఞానాన్ని, శక్తిని అనుగ్రహించినందుకు కృతజ్ఞతగా ఈ వ్రతాన్ని చేస్తారు. వినాయకుడు, నవగ్రహాలు, సప్తఋషులు, అరుంధతిలను విశేషంగా పూజిస్తారు. ఎర్రని వస్త్రాలను ధరిస్తారు.
* కొన్నిప్రాంతాలవారు పైవిధంగా శరీరం మనస్సులను శుభ్రపరచు కొన్న తర్వాత పాలు, పెరుగు, వెన్న, తులసి ఆకుల మిశ్రమాన్ని సేవిస్తారు. ఇది వారి ఆత్మను శుద్ధి పరుస్తుందని వారి విశ్వాసం.



సప్తర్షి మండలం



సప్తర్షులు

ఈ వ్రతంలో వివిధ రకాల పత్రాలు, పుష్పాలను సమర్పించాలి. ఆ మొక్కల యొక్క సమూహామే గత కొన్ని నెలలుగా మనం వివరంగా తెలుసుకున్న 'సప్తర్షివనం'. దీన్నే 'సప్తర్షి వ్రత వనం' అని కూడా అంటారు.



దేవుడు ఇంటింటికి రాలేక తల్లిని సృష్టించాడు.

## పత్ర పూజ

| | | |
|---|---|---|
| ఓం అత్రయే నమః | అగస్త్య పత్రం (అవిశ) | సమర్పయామి |
| ఓం గౌతమాయ నమః | దత్తూర పత్రం (ఉమ్మెత్త) | సమర్పయామి |
| ఓం కశ్యపాయ నమః | తులసీ పత్రం (తులసి) | సమర్పయామి |
| ఓం వశిష్ఠాయ నమః | శమీ పత్రం (జమ్మి) | సమర్పయామి |
| ఓం భరద్వాజాయ నమః | అపామార్గ పత్రం (ఉత్తరేణి) | సమర్పయామి |
| ఓం విశ్వామిత్రాయ నమః | బిల్వ పత్రం (మారేడు) | సమర్పయామి |
| ఓం జమదగ్నయే నమః | దూర్వాపత్రం (గరిక) | సమర్పయామి |

ఓం శ్రీ సప్తఋష్యై నమః పత్ర పూజాం సమర్పయామి

## పుష్ప పూజ

| | | |
|---|---|---|
| ఓం అత్రయే నమః | కుముద పుష్పం (తెల్ల తామర) | సమర్పయామి |
| ఓం గౌతమాయ నమః | కుంద పుష్పం (కాగడా మల్లి) | సమర్పయామి |
| ఓం కశ్యపాయ నమః | అతసీ పుష్పం (సీమ అవిశ) | సమర్పయామి |
| ఓం వశిష్ఠాయ నమః | శమీపుష్పం (జమ్మి) | సమర్పయామి |
| ఓం భరద్వాజాయ నమః | పూగ పుష్పం (పోకవక్క) | సమర్పయామి |
| ఓం విశ్వామిత్రాయ నమః | బిల్వ పుష్పం (మారేడు) | సమర్పయామి |
| ఓం జమదగ్నయే నమః | మాలతీ పుష్పం (సిరిమల్లె) | సమర్పయామి |

ఓం శ్రీ సప్తఋష్యై నమః పుష్ప పూజాం సమర్పయామి

## భారతదేశంలోని సప్తఋషీ దేవాలయాలు, విశేషమైన ప్రదేశాలు

### సప్తర్షి గుహ

భారతావనిలోని పుణ్యక్షేత్రాల్లో అత్యంత విశేషమైన కైలాసపర్వతంలో సప్తర్షి గుహ వుండటం, ఆ ఋషుల ప్రాధాన్యతను సూచి స్తుంది. అంతర పరిక్రమమార్గంలో (నంది పరిక్రమ) శివుని ఆత్మలింగం సమీపంలో మనకి ఈ గుహ దర్శనమిస్తుంది.




సప్తఋషి గుహ





దీనిని చేరుకోవడం బహు ప్రయాసతో కూడుకొన్నదని పర్వతారోహకుల అనుభవం.



అత్రి మహర్షి



అవిశ



తెల్ల కమలం



గౌతమ ముని



ఉమ్మెత్త



కాగడా మల్లి



కశ్యప ముని



తులసి



సీమ అవిశ



వశిష్ట మహర్షి



జమ్మి ఆకులు



జమ్మి పువ్వులు



జీవితంలో తప్పులు అందరూ చేస్తారు. అయితే తప్పుకు బాధ్యతను అంగీకరించి సరిదిద్దుకునేవారే విజేతలు.



## సప్తర్షి కుండ్

ఈమధ్యకాలంలో మనం వార్తల్లో ఎక్కువగా చార్‌ధామ్ యాత్ర గురించి విన్నాం. విశేషమైన నాలుగు పుణ్యక్షేత్రాలు బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రిలను దర్శిస్తే దాన్ని 'చార్‌ధామ్ యాత్ర' అంటారు. యమునా నది పుట్టిన చోటే యమునోత్రి. ఇక్కడినుంచి

యమునోత్రి



సప్తఋషి కుండ్



10 కిమీ దూరంలో ఈ సప్తఋషి కుండ్ అనే కొలను వుంది.

ఈ పరిసరప్రాంతాల్లోనే అసలైన 'బ్రహ్మకమలాలు' వికసిస్తాయంటారు.

బ్రహ్మకమలం (Saussurea obvallata) ఇది చామంతి కుటుంబానికి చెందిన మొక్క. ఇది ఎత్తైన మంచుకొండ ప్రాంతాల్లో విరివిగా పెరుగుతుంది. కానీ ఇప్పుడది మానవుని నిర్లక్ష్య చర్యల వల్ల అంతరించిపోయే పరిస్థితికి వచ్చేస్తుంది.







భరద్వాజ మహర్షి



ఉత్తరేణి



వక్క



విశ్వామిత్రుడు



బిల్వ



సుగంధి



జమదగ్ని



గరిక



సిరిమల్లె పువ్వులు

*(మనకి దక్షిణాది రాష్ట్రాలలో కనిపించే బ్రహ్మకమలం (Epiphyllum) వేరే. ఇక్కడిది ఎడారి మొక్క. ఈ రెండింటికీ ఏ సంబంధమూ లేదు.)*

పవిత్రమైన హిమాలయాల్లోని ఈ సప్తర్షికుండ్, సప్తర్షిగుహలు, మానస సరోవరం వంటి ప్రదేశాల్లో సప్తఋషులతో పాటు ఇతర దేవతలు కాంతిరూపాలతో ఈనాటికీ సంచరిస్తూంటారని మహాత్ములు, యోగుల అనుభవం. అపార కరుణామూర్తులైన సప్తర్షులు సన్మార్గంలో ఉన్న సామాన్య ప్రజలకి కూడా వారి వారి పుణ్యకర్మానుసారం ఆధ్యాత్మిక అనుభూతుల్ని అనుగ్రహిస్తూంటారు.

## శుక్రతల్

ఈ ప్రాంతం హరిద్వార్ సమీపంలో వుంది. శుకమహర్షి పరీక్షిత్ మహారాజుకి భాగవతాన్ని ఏడురోజుల్లో ప్రవచించింది ఈ ప్రదేశంలోనే అని ప్రతీతి. దానికి ప్రతీకగానే శ్రీకృష్ణ మందిరంలో వారి విగ్రహాలతో పాటు సప్తఋషుల విగ్రహాలను కూడా మనం చూడవచ్చు.

భారతదేశంలో సప్తర్షులకు సంబంధించిన విశిష్ట ప్రదేశాల్లో ఇవి కొన్ని మాత్రమే. సప్తర్షుల ప్రాముఖ్యతను గుర్తించి ఇంకా విరివిగా దేవాలయాలు, వనాలను అభివృద్ధిపరచడం మనందరి బాధ్యత.



నువ్వు ఎంచుకున్న దారిని విడవకుండా పయనిస్తున్నప్పుడే నువ్వు ప్రగతిని సాధిస్తావు.

## మత్స్యావతారం - సప్తఋషులు

శ్రీ మహావిష్ణువు అవతారాల్లో మొట్టమొదటి అవతారం మత్స్యావతారం. భూమి ఆవిర్భవించిన తదుపరి మనువు తపమాచరించి, ప్రళయ సమయంలో భూలోకాన్ని, ఇక్కడి జీవరాశుల్ని కాపాడే అవకాశాన్ని తనకి అనుగ్రహించమని బ్రహ్మదేవుడి నుండి వరం పొందుతాడు.

ఆ ప్రకారమే మనువు సమస్తమైన భూమి జలమయమైన తరుణంలో వివిధరకాల జంతువులను, వృక్షజాతి విత్తనాలను, సప్తర్షుల్ని దేవతలు పంపిన ఒక ఓడపైకి చేరుస్తాడు.





మత్స్యావతారంలో ఉన్న శ్రీ మహావిష్ణువు కొమ్మునీ, ఓడనీ కలుపుతూ ఒక మహాసర్పం తాడు వలె అల్లుకొంటుంది. ప్రళయ సమయంలో అలుముకొన్న కటిక చీకటిలో సప్తర్షుల నుంచి వెలువడే తేజోవంతమైన కాంతి సహాయంతో ఆ మహామత్స్యం వారిని సురక్షిత ప్రాంతానికి చేరుస్తుంది.

ఈ వ్యవధిలో మనువుకూ, మత్స్యానికీ మధ్య జరిగిన సంభాషణే ఈ మత్స్య మహాపురాణంగా మనకి అందించ బడింది. ఆ జ్ఞానంతో మనువు ప్రళయానంతరం తిరిగి భూమిపై సమస్త జీవజలాన్ని పునరుజ్జీవింపచేసినట్లు పురాణాల్లో విపులంగా వివరించబడింది. బ్రహ్మ తిరిగి తన సృష్టి కార్యాన్ని ఆవిష్కరిస్తాడు.

ఇన్ని విశేషాలున్న సప్తఋషుల్ని వారి ప్రతీకలైన వృక్షాలను అభివృద్ధిపరచి, వారిని సాదరంగా మన దేవాలయాలకు, గృహాలకు ఆహ్వానించి మంత్రయుక్త దివ్య పత్ర పుష్పాలతో వ్రతాలను ఆచరించి, వారి అనుగ్రహాన్ని, దివ్యజ్ఞానాన్ని మెండుగా పొందుదాం.



శుక్రతల్, హరిద్వార్‌లో పూజ్యశ్రీ స్వామీజీ



ఏడుగుండాలు (సప్తతీర్థాలు), పెంచలకోన, నెల్లూరు



మనసా ఫౌండేషన్, శ్రీకృష్ణానంద ఆశ్రమం, బెంగుళూరు



సప్తర్షులు, హరిద్వార్



సప్తర్షి సరోవనం - శ్రీ దత్తపీఠం, మైసూరు



పైలెట్‌బాబా ఆశ్రమంలో సప్తర్షులు



నిజమైన సంపదంటే ధనం కాదు. మనసు ప్రశాంతంగా ఉండటం అని అర్థం.

## మత్స్యపురాణం
## చెట్టు యొక్క ప్రాముఖ్యత

**దశ కూప సమో వాపి**
**దశ వాపి సమో హ్రద**
**దశ హ్రద సమో పుత్రః**
**దశ పుత్ర సమో ద్రుమః**

*(మత్స్య మహాపురాణం – 512)*

అర్థం : పది బావులు ఒక దిగుడుబావితో సమానం.
పది దిగుడుబావులు ఒక చెరువుతో సమానం.
పది చెరువులు ఒక పుత్రునితో సమానం.
పదిమంది పుత్రులు ఒక చెట్టుతో సమానం.

**వివరణ** : ఇక్కడ పదిబావులు ఒక దిగుడుబావితో సమానం అంటే ఒక బావి తన జీవితకాలంలో జీవకోటికి ఎంత సహాయపడుతుందో దానికి పదింతలు ఒక దిగుడుబావి సేవలు సమానమౌతాయని భావం. ఆ విధంగా చూస్తే ఒక ప్రయోజనవంతుడైన పుత్రుడు అనగా సంతానం సమాజానికి ఎంత సేవ చేయగలడో, దానికి పదింతలు సేవ ఒక వృక్షం తన జీవితకాలంలో చేస్తుందని అర్థం.

**మరోవిధంగా చూస్తే...**

ఒక చెట్టు = 10,000 బావులకు సమానం (లేదా)
ఒక చెట్టు = 1000 దిగుడు బావులకు సమానం (లేదా)
ఒక చెట్టు = 100 చెరువులకు సమానం (లేదా)
ఒక చెట్టు = 10మంది సత్‌సంతానంతో సమానమైన సేవలు అందిస్తుందని శ్రీ మహావిష్ణువు తన మొట్టమొదటి అవతారంలోనే సుస్పష్టంగా తెలిపాడు.

అందువల్ల మనం అనుకూలమైన ప్రదేశాల్లో ప్రకృతికీ, సమాజానికి ప్రాయోజవంతమైన దివ్యవనాలను అభివృద్ధిపరచి, హిందూధర్మం మూలసూత్రమైన వసుధైక కుటుంబానికి నాంది పలుకుదాం! తర తరాలకీ తరగని పుణ్యాన్ని పొంది ఉత్తమగతులను పొందుదాం.

*ధర్మో రక్షతి రక్షితః ! వృక్ష రక్షతి రక్షితః॥*

*(వచ్చే సంచికలో మరొక దివ్యవనం గురించి తెలుసుకొందాం)*